క్లుప్తంగా

ఎక్స్‌టెన్షన్ అధికారుల జిల్లా కమిటీ ఎన్నిక



జనగామ: మహిళా శిశు సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఎక్స్‌టెన్షన్ అధికారులు బుధవారం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా బైరగాని సావిత్రి, ఉపాధ్యక్షురాలిగా బి.సరస్వతి, కార్యదర్శి జి.సునీతదేవి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎస్.అనిత, కోశాధికారి పి.సరళ, మెంబర్లుగా ఎల్.కవిత, ఈ.వసంత, ఎస్.సుజాత, వి.దూలమ్మను ఎన్నుకున్నారు.

మాలమహానాడు కమిటీ..

స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండ గ్రామంలో తెలంగాణ మాలమహానాడు గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడు మొగ్గం కృష్ణంరాజు, జిల్లా కన్వీనర్ చింతపండు చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడిగా బలిజ హరీష్, ఉపాధ్యక్షుడిగా బొల్లం నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా సానాది క్రాంతిరణదేవ్, కార్యదర్శిగా ఎద్దు రాజు, కోశాధికారిగా తాటి అనీల్‌తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

నియామకం

రఘునాథపల్లి : కన్నాయపల్లికి చెందిన యాదగిరి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన, విస్తరణ సలహా మండలి సభ్యుడిగా నియమితులయ్యారు. ఈమేరకు పరిశోధన డైరెక్టర్ బలరాం బుధవారం హైదరాబాద్‌లోని పరిపాలన కార్యాలయంలో నియామక పత్రాన్ని యాదగిరికి అందజేశారు. ఆర్‌ఈఏసీ సలహా మండలి సభ్యుడిగా ఎన్నికైన యాదగిరి రెండు సంవత్సరాల పాటు సేవలు అందించనున్నారు. ఈనెల 17వ తేదీన రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో 44వ సెమినార్‌కు యాదగిరి హాజరై పరిశోధన, విస్తరణ కార్యక్రమాలపై మాట్లాడనున్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పాలకుర్తి: కార్యకర్తలు నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్ అన్నారు. బుధవారం గూడూరు గ్రామంలో బెల్లి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకూ తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బెల్లి దేవేందర్, సేవాదల్ రాష్ట్ర నాయకుడు గుగ్గిళ్ల ఆదినారాయణ, కోడూరు మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

అక్షితకు ఎంబీబీఎస్ పట్టా



జఫర్‌గఢ్: మండల కేంద్రానికి చెందిన సింగారపు అక్షిత ఎంబీబీఎస్ పూర్తి చేసి పట్టా పొందింది. వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాలలో మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ల చేతుల మీదుగా ఆమె పట్టాతో పాటు మెమొంటోను అందుకుంది. జఫర్‌గఢ్‌కు చెందిన సింగారపు బాలు–ఉమ దంపతు కుమార్తె అక్షిత డాక్టరేట్ పట్టా పొందడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అక్షిత మాట్లాడుతూ తండ్రి ఆశయం మేరకు పేదలకు వైద్యసేవలు అందిస్తానని ఆమె పేర్కొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

జఫర్‌గఢ్: జఫర్‌గఢ్‌లోని 223 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి పట్టాచేసుకోవాలని చూస్తున్నారని.. ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ శంకరయ్యకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి రాజు, సుధాకర్, సమ్మయ్య, యాకయ్య, నర్సింగం, బంగారు చిరంజీవి, కుమార్, సాంబరాజు పాల్గొన్నారు.

ఫౌంటెన్ రెయిలింగ్‌ను ఢీ కొట్టిన ఈ–బస్సు



జనగామ: జిల్లా కేంద్రం ఆర్టీసీ చౌరస్తాలోని రుద్రమాదేవి ఫౌంటెన్ రెయిలింగ్‌ను ఆర్టీసీ ఈ–బస్సు ఢీ కొట్టిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. హనుమకొండ నుంచి వయా జనగామ మీదుగా ఉప్పల్ వెళ్తున్న ఈ–బస్సు.. ఫౌంటెన్ మలుపు తిరుగుతున్న క్రమంలో రెయిలింగ్ (ఇనుప రాడ్లు)ను ఢీ కొట్టడంతో బస్సుతో పాటు రేలింగ్ డ్యామేజీ తప్ప, ఎవరికి ఏ ప్రమాదం జరగలేదు.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- పోచన్నపేటలో చెత్తాచెదారం, మురుగుతో నిండిన డ్రెయినేజీలు
- పట్టించుకోని అధికారులు

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. డ్రెయినేజీల్లో మురుగు పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తోంది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాల్వలు శుభ్రం చేయాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. డ్రెయినేజీలు నిండి దోమలు, ఈగలు పెరిగి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. వీధుల్లో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోయింది. వీధిలైట్లు కూడా సరిగా వెలగడం లేదని వాపోతున్నారు. గ్రామానికో ట్రాక్టర్ ఏర్పాటు చేసి ఆ చెత్తను సేకరించి గ్రామం చివరన డంపింగ్ యార్డులో వేయాల్సి ఉండగా ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నాయి. వీధుల్లోని చెత్తాచెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు. దోమల నివారణకు క్లోరినేషన్ కూడా వీధుల్లో చేయడం మరిచారు. దీంతో దోమలు వృద్ధి చెందడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడాల్సిన దుస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని గ్రామంలో మురుగు కాల్వలను శుభ్రం చేసి, వీధుల్లోని చెత్తాచెదారాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



చెత్తాచెదారంతో నిండిన డ్రెయినేజీ

ఇబ్బంది పడుతున్నాం..



గ్రామంలోని డ్రెయినేజీల్లో చెత్తా చెదారం నిండడంతో అందులోని మురుగు బయటకు వెళ్లడం లేదు. దీంతో దుర్గంధం వ్యాపిస్తుండటంతో ఇబ్బంది పడుతున్నాం. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని డ్రెయినేజీలను శుభ్రం చేయించాలి.

– ఎండీ. ఖదీర్, గ్రామస్తుడు

రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

నర్మెట: జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ నినాదంతో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, మండల ఇన్‌చార్జ్ మోటె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర చేపట్టాయి. మాన్‌సింగ్ తండా నుంచి మల్కాపేట వరకు సాగిన పాదయాత్రలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కాంగ్రెస్ జెండాలను ఎగరవేసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా , మండల నాయకులు భూక్య జయరాం, చెవుల పరశురాములు, దేవులపల్లి భాగ్యలక్ష్మి, బైరగోని అంజయ్య, వంగ భూపాల్‌రెడ్డి, బండి అశోక్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మాపూర్, భోనకొల్లూర్, కేసిరెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ ఆగంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కిసాన్‌సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బచ్చన్నపేట: భోనకొల్లూర్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



జనగామ రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శివరాజ్

- మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్‌యాదవ్

జనగామ రూరల్: రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ అన్నారు. బుధవారం ఎర్రకుంటతండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బానోత్ బస్సీ నాయక్, నాయకులు శ్రీకాంత్, నీల రజనీకాంత్, రమేష్, నరేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే రైతు సంక్షేమ పథకాలు

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతు సంక్షేమ పథకాల అమలు సాధ్యమని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్ల ఆండాలు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమాల్లో ఐకేపీ డీపీఎం కవిత, ఏపీఎం వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్, రమేష్, జాకీర్, పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నిత్యహోమం



పూజలు చేస్తున్న అర్చకులు

పాలకుర్తి టౌన్: వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజున బుధవారం స్వామి వారికి ఉదయం అర్చకులు ప్రాతరాధన హోమం బలిహరణ, రాత్రి సాయమారాధన, నిత్యహోమం, బలిహారణ గోష్ఠి వైభవగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

రైతు ఉద్యమానికి సన్నద్ధం కావాలి

జనగామ రూరల్: దేశ స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో రైతుల సమస్యల పరిష్కారం కోసం సన్నద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ పిలుపునిచ్చారు. మరిగడి గ్రామ మహాసభ జిల్లా నాయకుడు బోడ రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చందు నాయక్ హాజరై మాట్లాడారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, గిట్టుబాటు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, అలాగే విద్యుత్ సంస్కరణలు చట్టాన్ని వెనక్కి తీసుకుని ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు అనుకూలంగా మార్చాలని అన్నారు. మండల బాధ్యులు రమావత్ మీట్యా నాయక్ కూరాకుల శ్రీను కాసాని మల్లేష్ కూరాకుల సమ్మయ్య కూకట్ల నరసయ్య, సంఘీ బాలమల్లయ్య, కంతి కొమురయ్య, కూరాకుల ఉప్పలయ్య, కూరాకుల యాదగిరి పల్లపు వెంకటయ్య కట్ట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.



సభలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెం గ్రామంలో ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లికి, ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ పిట్టల శ్రీనివాస్, వైస్ చైర్మన్ లింగనబోయిన వెంకటేశ్వర్లు, కోశాధికారి అన్నెపు యాకయ్య, ఇప్పగూడెం మత్స్య సొసైటీ అధ్యక్షుడు లింగనబోయిన అశోక్, ఉపాధ్యక్షుడు తొడెంగల ఐలయ్య, కార్యదర్శి అన్నెపు రాములు, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు మునిగెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

కొడకండ్ల: ఐదో తరగతి వరకు ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఆరో తరగతికి వెళ్తున్న విద్యార్థులంతా శ్రద్ధగా చదువుకుని భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని హెచ్‌ఎం దోర్నం ప్రభాకర్ కోరారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించి ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు బ్లాక్ క్యాప్ ప్రాథమిక విద్య పూర్తి చేసిన పట్టాలను అందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమేష్, వేణు, కవిత, వెంకటయ్య విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యాత్రను ముగించుకున్న భజన బృందం



స్వగ్రామం చేరుకున్న భక్తులు

రఘునాథపల్లి: ఫత్తేషాపూర్‌కు చెందిన అభయాంజనేయస్వామి ఆధ్యాత్మిక సేవా భజన కోలాట బృందం ఇటీవల హింగే మైసరావు సారథ్యంలో 30 మంది వివిధ యాత్రలు చేసి బుధవారం స్వగ్రామం చేరుకున్నారు. ఈసందర్భంగా మైసరావు మాట్లాడుతూ తమ కోలాట బృందం మొదట అయోధ్య చేరుకుని బాలరాముని దర్శనం అనంతరం అక్కడి మందిరంలో భజన సంకీర్తనలతో పాటు సీత రసోయిలో అన్నప్రసాద సేవలు అందించడం జరిగిందన్నారు. కాశీ క్షేత్రంలో విశాలాక్షిని దర్శించుకున్న అనంతరం ఈశ్వర్ నివాసంలో భజన సంకీర్తనలు చేసి పలువురి మన్ననలు పొందినట్లు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నర్మెట: మాన్సింగ్‌తండాలో నూతనంగా నిర్మిస్తున్న రేణుకా ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి తాజా మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ బుధవారం రూ.10,116 మాజీ సర్పంచ్ కున్సోత్ పావని జయరామ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతలు అధిక సంఖ్యలో ముందుకు రావాలని కోరారు. కున్సో మంజ్యా, శేఖర్, జాటోత్ శంకర్, బిక్కు, భూక్య వెంకటి, మాలోత్ రమేష్ పాల్గొన్నారు .



విరాళం అందజేస్తున్న గోవర్ధన్

గుట్కాల పట్టివేత

తరిగొప్పుల: మండల కేంద్రంలోని ఓ కిరాణ దుకాణంలో నిషేధిత గుట్కాలను పట్టుకున్నట్లు ఎస్సై జి.శ్రీదేవి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ తేరాల నర్సింహులు కిరాణ దుకాణంలో రూ. 13 వేల విలువైన 52 గుట్కా అంబర్ ప్యాకెట్లను పట్టుకుని సీజ్ చేశామన్నారు. సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశామని, గుట్కాలను విక్రయిస్తే ఎంతటివారలైనా ఉపేక్షించేది లేదని.. తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. కానిస్టేబుళ్లు ఉన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలి

లింగాలఘణపురం: విద్యార్థులు పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ స్వర్ణలత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థినులకు పౌష్టిక ఆహారం, కౌమారదశలో వచ్చే మార్పులు, ఇతరులు తమ పట్ల వ్యవహరించే గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్‌కుమార్, ప్రిన్సిపాల్ సునీత, ఏఎన్‌ఎం ప్రణయ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావుకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

జనగామ రూరల్: కమ్యూనిస్టు యోధుడు చంద్ర రాజేశ్వరరావు వర్ధంతిని బుధవారం పట్టణంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సీహెచ్ రాజారెడ్డి హాజరై రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో రాజేశ్వరరావు పోషించిన పాత్ర కీలకమైనదని అన్నారు. శ్రీనివాస్, ఆది సాయన్న, చొప్పరి సోమయ్య, మోటె శ్రీశైలం, చామకూర యాకుబ్, చింత కింది అరుణ తదితరులు పాల్గొన్నారు.

అభినందనీయం



పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయులకు జ్ఞాపికను అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి తదితరులు

జనగామ రూరల్: ఉపాధ్యాయులు పరపతి సంఘంగా ఏర్పడి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకుడు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా ఉపాధ్యాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో జనగామలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘం 25 సంవత్సరాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఉపాధ్యాయుల మన్ననలు పొందుతోందన్నారు. ఈ సందర్భంగా పదవీవిరమణ పొందిన మండల విద్యాధికారి వంగల రాజేందర్, హెచ్‌ఎంలు బత్తిని చొక్కయ్య, కదీరుద్దీన్‌లను సన్మానించారు.

తహసీల్దార్‌గా ఆండాలు

దేవరుప్పుల: ఆర్డీఓ జనగామ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆడెపు ఆండాలును ఇక్కడికి బదిలీ చేశారు. కాగా, ఇక్కడ ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న మహిపాల్‌రెడ్డిని తరిగొప్పులకు బదిలీ చేయగా బుధవారం సాయంత్రం రిలీవ్ అయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో బదిలీపై వచ్చిన తహసీల్దార్లు మరి కొన్ని రోజుల్లో తమ సొంత జిల్లాలకు బదిలీపై వెళ్లాల్సిన క్రమంలో పాలకుర్తిలో చోటుచేసుకున్న ఘటనతో పరస్పర బదిలీలు చేయడంతో చర్చంశనీయంగా మారింది.

పెంచిన ఇంధన ధరలు తగ్గించాలి

రఘునాథపల్లి: గ్యాస్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెట్రోల్‌పై రూ. 2, గ్యాస్‌పై ఏకంగా రూ. 50 పెంచి పేదలపై అదనపు భారం వేశారని అన్నారు. ఐలయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, లవకుమార్, అంజనేయులు, రాములు, యాదగిరి తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్

నర్మెట: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడగుల రమేశ్ పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ సాక్యం అనిల్‌కుమార్ అధ్యక్షతన మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, అన్నీ తామే ఇస్తున్నామని తెలంగాణ సర్కార్ చేస్తున్న అసత్య ప్రచారాలను కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు. నేటి నుంచి మూడు రోజులు గాంవ్ చలో, బస్తీ చలో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు, కిసాన్ మోర్చా కార్యదర్శి బైరగోని అంజనేయులు, జిల్లా మండల నాయకులు మెతుకు సిద్దులు, బొలగం అవినాష్, కపిల్, కొంపెల్లి అశ్విని, గంగం గాల్‌రెడ్డి, గోపాలాచారి, పాతూరి నారాయణ రెడ్డి, సుధాకర్, సురేష్, లొంక శివ, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా చాటాలి

దేవరుప్పుల: దేశ ప్రజల సమగ్రాభివృద్ధి కోసం మోదీ సర్కారు చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను ఇంటింటా పార్టీ శ్రేణులు చాటాలని బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ సుంకరవేని కోటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల అధ్యక్షులు పెద్దగౌని రాజు అధ్యక్షతన క్రియాశీల సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10,11,12 తేదీల్లో గావ్/బస్తీ చలో అభియాన్‌లో భాగంగా క్రియాశీల సభ్యులు గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. నాయకులు కాసాని సత్యనారాయణ గోలి పెద్ద ఉప్పల్ రెడ్డి, మైజం నాగేంద్ర, మడికొండ మహేష్, ఇల్లందుల భాస్కర్, అశోక్ గౌడ్, శ్రీను యాదవ్, అన్వేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నర్మెటలో మాట్లాడుతున్న రమేశ్

రఘునాథపల్లిలో

రఘునాథపల్లి : గురువారం నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే గావ్/బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్రియాశీల సభ్యులు గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు వేణుకుమార్ అధ్యక్షతన క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశం, వాసుదేవరెడ్డి, ప్రభాకర్, ఉపేందర్, తిరుమలప్రసాద్, దామోదర్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు: పీఎం నరేంద్రమోదీ అందిస్తున్న సంక్షేమ ప్రథకాలను కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావశంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెలిశాల శ్రీనివాస్, కాదుగాయ రమేష్, రజనీకర్, భూక్య అనీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయాలి

కొడకండ్ల: ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహించే బీజేపీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు కర్ర శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన క్రియాశీల సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా పార్టీ నిర్ణయించిన స్వచ్ఛ భారత్, అంబేడ్కర్ జయంతి వేడుకలు వంటి కార్యక్రమాలను పార్టీ శ్రేణులు నిర్వహించాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కోటేశ్వర్, సోమన్న, శ్రీనివాస్, ఉపేందర్, అంజనేయులు, సంపత్, మహేష్, లక్ష్మణ్, అజయ్, రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

‘ఏడాదిన్నర కాలంలో చేసిన అభివృద్ధి ఏమిటో తెలపండి’

పాలకుర్తి టౌన్: నియోజకవర్గంలో ఏడాదిన్నర కాలంలో చేసిన అభివృద్ధి ఏమిటో ఎమ్మెల్యే ప్రజలకు తెలపాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. మండల కేంద్రంలో పార్టీ క్రియశీల ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామ్మోహన్‌రెడ్డి మాట్లాడారు. నియోజవర్గంలో సాగునీరు లేక పంటలు ఎండి పోతుంటే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్, దుంపల సంపత్, వేల్పుల దేవరాజ్, పెనుగొండ సోమేశ్వర్, సూజారి మహేష్, రవి, శ్రీనివాస్, యాదగిరి,సతీష్, యాదగిరి,కొంరయ్య,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

‘సంఘం అభ్యున్నతికి పనిచేస్తాం’

కొడకండ్ల: పద్మశాలీ సంఘ అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తామని కొడకండ్ల పట్టణ పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గం తెలిపింది. అధ్యక్షుడిగా మసురం రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వనం మోహన్, పసునూరి శ్రీనివాస్, రాపోలు భాస్కర్, కార్యదర్శులుగా మసురం మనోహర్, పసునూరి సురేష్, రాపోలు నాగేశ్వర్, సహాయ కార్యదర్శులుగా తుమ్మ శ్రీనివాస్, చెన్న సోమసత్యం, కోశాధికారిగా దాసరి మదుసూధన్, గౌరవ సలహాదారులుగా మసురం వెంకటయ్య, నాగుల వెంకటేశ్వర్లు, రాపోలు సుదర్శన్‌లు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. మండలకేంద్రంలోని మార్కండేయ భవనంలో మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.



ప్రమాణ స్వీకారం చేసిన నూతన కార్యవర్గం

దుండగులను శిక్షించాలి

జనగామ రూరల్: చూడి ఆవుని చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలని విశ్వ హిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని శామీర్‌పేట్ రోడ్‌లో రైతు అన్‌రెడ్డి పురుషోత్తంరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో చూడి ఆవును మంగళవారం అర్ధరాత్రి కొందరు గుర్తుతెలియని దుండగులు చంపారు. కాగా, బుధవారం ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. గోవును చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. అలాగే బాధిత రైతు కుటుంబానికి సాయం అందించడంతోపాటు గోవును ఇప్పించాలని కోరారు. కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, చిక్కుడు నగేష్ తదితరులు ఉన్నారు.



మృతిచెందిన గోవును చూపిస్తున్న రైతు